కర్నూలు । నంద్యాల
వార్త
11 ఏప్రిల్ , 2023 మంగళవారం పేజీలు 4

# శ్రీశైలం ఈఓ లవన్న బదీలిపై పుకార్లు..!

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్10, ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో కార్యనిర్వహణాదికారిగా కొనసాగుతున్న ఎస్.లవన్న బదిలీ అవుతున్నట్లు క్షేత్రంలో పుకార్లు శికార్లు చేస్తున్నాయి. ఈక్రమంలోనే అయినను హస్తినాకు పోయిరా వలయునన్న ఊతపథంతో లవన్నకు ప్రభుత్వం కేవలం 1 సంవత్సరం పాటు మాత్రమే ఈఓ గా కొనసాగేందుకు అవకాశం ఇస్తు జిఓ విడుదల చేసిందని ముగిసినప్పటకి ప్రభుత్వ పెద్దలతో ఉన్నా సంబందాలతో, ఉన్నాతాదికారుల ప్రసన్నంతో మరో కొంత కాలం విధులు నిర్వర్తించేందుకు పొడగింపు చేసుకోని కొనసాగుతున్నాడని క్షేత్రంలో కాలనీ వాసుల్లో, వ్యాపారస్తులు, ఉధ్యోగుల్లో చర్చానీ యాంశంగా కొనసాగుతుంది. ఈ నేపధ్యాంలోనే శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారిగా 2021 వ సంవత్సరం ఆగస్టు నెల 28 వ తేదిన బాధ్యతలు స్వీకరించారని, 2022 వ సంవత్సరం నాటికి ఆగస్టు మాసంకు సంవత్సర కాలం ముగిసిందని, నేటికి మరల ఆగస్టు మాసంలోకి అడుగిడితే 2 సంవత్సరాల కాలం గడుస్తుందని వైరల్ గా మారింది. అదే విధంగా దేవదాయ దర్మదాయ నిబందనల మేరకు శ్రీశైలందేవస్థానం ఈఓ గా కొనసాగాలంటే స్పేషల్ డ్యూప్యూటి కలేక్టర్ హోదా కలిగిఉండాలని ప్రస్తుతం ఉన్న ఈఓ కేవలం డిప్యూటి కలేక్టర్ హోదానే కలిగి



ఉన్నాడని కొందరు ఉన్నాతాదికారులకు లేఖలను పంపి బదిలి చేయాలని కొరినట్లు కూడా అప్పట్లో చర్చానీయాంశంగామారింది. ఈ నేపధ్యాంలోనే కొందరు ప్రజాప్రతి నిధులకు, శ్రీశైలందేవస్థానం పాలకమండలికి ఈయన వ్యవహారశైలి రుచించడంలేదన్న వార్తలు క్షేత్రంలో గుప్పమంటున్నాయి. కార్యనిర్వహణాదికారి బదిలిపై విస్తృతంగా వీరు ప్రభుత్వం పెద్దలతో చక్రం తిప్పు తున్నారని భహిరంగంగానే మాట్లడుకొవటం గమనార్హం. దేవదాయశాఖ ఉన్నాతాకారిపై బదిలి వేటు పడడంతో ఇక శ్రీశైలందేవస్థానం ఈఓ బదిలిపై కూడా ఉన్నతాస్థాయిలో కొందరు నేతలు, పాలకమండలి పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈఓ బదిలిని కాంక్షిస్తూ కదుపుతున్న పావులు ఎంత వరకు పలితాలు ఇస్తాయే అలస్యంగా వెలుగుచూడనున్నది. ఉప్పు, నిప్పులా కొనసాగుతున్న వైరంపై ఎవరిది పై చేయ్యి అవుతుం దనేదానిపై వేచిచూడాల్సి ఉంది.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద భారీ భద్రత

**- పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా ఎస్పీ**

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. నంద్యాల పట్టణంలోని ఎస్పీజీ సూ ్కల్, గవర్నమెంటు గర్ల్స్ హైస్కూల్, గెలివి స్కూల్, నెరవాటి ఇంగ్లీషు మీడియం స్కూల్, మున్సిపల్ హైస్కూల్ ఎన్‌జిఓ కాలనీ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బందికి పలుసూచనలు ఇచ్చారు. ఎస్పీ మాటా ్లడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా 125 పరీక్షల కేంద్రాలు ఉన్నాయని కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మాస్ కాపీయింగ్, మాల్‌ప్రాకి ్టస్‌కు విద్యార్థులు పాల్పడిన, సహకరించిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల్లో వెళ్లనప్పుడు ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీచేయాలని, స్మార్‌వాచ్, మొబైల్‌ఫోన్లు, ఐప్యాడ్ పరికరాలను అనుమతించరాదు. పరీక్షాకేంద్రాల పరిసరాల్లో పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఏ వ్యక్తులు ఉండకుండ చూడాలని సిబ్బంది అదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు భారీ భద్రతతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.




# రౌడీషీట్స్ ఎత్తేయడానికి.. భారీ కసరత్తు..!?

- 97మంది రౌడీషీటర్ల పేర్లు ఉన్నతాధికారులకు నివేదన
- భారీగా ముడుపులు దండుకునేందుకు పోలీస్ స్కెచ్

**ఆదోని, ప్రభాతవార్త :**

**సామాజిక సత్ప్రవర్తన పేరుతో నాయకుల ప్రోద్బలంతో సుమారు 97మంది రౌడీషీట్స్‌కు విముక్తి కలిగించే దిశగా పోలీస్ చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. రాజకీయ ప్రభావంతో పోలీస్ ఉన్నతాధికారి ఒకరు ఇప్పటికే రౌడీషీట్స్ జాబితాపై అధికారులకు నివేదించినట్లు సమాచారం. అధికార పార్టీకి రాజకీయంగా అనుకూల వాతావరణం కల్పిస్తూనే పోలీస్ శాఖ పరంగా రౌడీషీట్స్ నుండి భారీగా ముడుపులు దండుకోవడానికి భారీ స్కెచ్ వేసినట్లు తెలుస్తుంది.**

గతంలో క్రైం విభాగంలో పనిచేసిన ఓ కానిస్టేబుల్ సదరు పోలీస్ అధికారికి తలలో నాలిక వలే వ్యవహరిస్తూ ఈ తతంగాన్ని చక్కబెట్టే పనిలో ఉన్నట్లు సమాచారం. సమాజంలో చీడపురుగులుగా విస్తరించి గతంలో దొమ్మీలు, దోపిడీలు, హత్యలు, మానభంగాలు, మత కలహాలు ఇలా ఎన్నో వివిధ క్రైం కేసులలో పట్టుబడి దోషులుగా, ముద్దాయిలుగా ముద్రపడిన ఎంతోమందిని రౌడీషీటర్లుగా పోలీస్ రికార్డుల్లో ఎక్కించారు. సామాజిక మానసిక పరివర్తనకు సంబంధించి పలు సాహెతుకమైన కారణాలు పేర్కొనాల్సి ఉంటుంది. అయితే గతం ఎన్నడూ లేని విధంగా నాయకుల ప్రోద్బలంతో రక్షకభటులకు అంతమంది రౌడీషీటర్లపై ఒక్కసారిగా ప్రేమ పులకరించడం గమనార్హం. సత్ప్రవర్తన అనే కోణంలో ఈ 97మందిపై ఉన్న రౌడీషీట్స్‌ను ఎత్తేయాలని జిల్లా ఉన్నతాధికారులకు కొన్ని రోజుల క్రితం నివేదిక పంపించినట్లు తెలుస్తుంది.

• వివరాలు 2లో





## పదవతరగతి పరీక్షల్లో 345 మంది విద్యార్థులు గైర్హాజరు

**: ఇంటర్ ఓపెన్‌స్కూల్ పరీక్షల్లో.. ఒకరి బదులు మరోకరు పరీక్ష**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
రాష్ట్రవ్యాప్తంగా పదవతరగతి పరీక్షల్లో భాగంగా నంద్యాల జిల్లా యందు గణితం పరీక్ష ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట ్ల మధ్య సజావుగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాది కారి ఎం అనురాధ తెలిపారు. జిల్లాలోని 125 పరీక్ష కేంద్రాల్లో 24,700 విద్యార్థులకు గాను 24,355 మంది పరీక్షకు హాజరుకాక 345 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. డిఇఓ 8 పరీక్షా కేంద్రాలను, ఫ్లయింగ్‌స్క్వాడ్ 5 కేంద్రాలను, స్క్వాడ్ బృందాలు 27కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనరు 2 కేంద్రాలను, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి 5 పరీక్షా కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. సమస్యాత్మక కేంద్రాల్లో సిట్టింగ్‌స్క్వాడ్‌లను ఏర్పాటు చేసి పరీక్షలను సజావుగా నిర్వహించినట్లు వారు తెలిపారు.


2లో



# 'ఉపాధి' కరువు ..!

- నిర్వీర్యమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం ..
- ప్రతిరోజు 4వేల మంది వలస వెళుతున్న వైనం ..
- ప్రాణాలతో చెలగాటంగా కూళీల ప్రయాణం ..
- 12వేల మందిలో 600మంది కూడా ఉపాధి పనులకు వెళ్లని దుస్థితి
- కూళీలకు తప్పని వలస బ్రతుకులు ..
- ప్రమాదకరంగా కూళీల ప్రయాణం
- చోద్యం చూస్తున్న అధికారగణం

**ప్రభుత్వ నిర్లక్ష్యం .. అధికారుల అలసత్వం .. కింది స్థాయి సిబ్బంది అవినీతి .. వెరసి ఎంతో మహోన్నతమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యంగా మారింది. ఒకప్పుడు పేదల కడుపు నింపిన ఉపాధి పని.. నేడు వెళ్లడానికి కూడా కూళీలు ఇష్టపడని దయనీయ స్థితిలోకి వెళ్లి పోవడం తీవ్ర బాధాకరమని పలువురు పెర్కొంటున్నారు. ప్రభుత్వం ఉపాధి నిధులను పక్కదారి పట్టించడం, కూళీలకు సకాలంలో డబ్బులు చెల్లించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కాగా, ఉన్నతాధికారుల సర్వవేక్షణ లేక పోవడం, సమయానికి పనులు గుర్తించి పనుల వద్ద కూళీలకు సౌకర్యాలు కల్పించి, వారిని ప్రోత్సహించక పోవడం అధికారుల నిర్లక్ష్యం కాగా, 10మంది కూళీలు చేసిన పనిని, 15మంది, 20మంది చేసినట్లు నమోదుచేసి అవినీతికి పాల్పడి ఉపాధి కూళీలకు గిట్టుబాటు కూళీ లేకుండా చేస్తున్న పరిస్థితి కింది స్థాయి ఉపాధి సిబ్బందిది. దీంతో పేద ప్రజల పొట్ట నింపడం కోసం ఎంతో ఉన్నత ఆశయంతో ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీన ఉపాధి హామీ పథకం పూర్తిగా నిర్వీర్యమయ్యో పరిస్థితి ఏర్పడింది.**

• వివరాలు 2లో

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
కొలిమిగుండ్ల మండలంలో సుమారు 12000 పైచిలుకు జాబ్ కార్డు కలిగిన ఉపాధి కూళీలు వుండగా, ప్రస్తుతం ప్రతి రోజు కేవలం 600 మంది ఉపాధి కూళీలు మాత్రమే పనులకు హాజరవుతున్నారంటే ఉపాధి వ్యవస్థ ఎంత దయనీయ పరిస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మండు వేసవి కాలం ఎంతో కష్టానికి ఒర్చు కొని సుమారు 50కిలో మీటర్లకు పైగా ప్రమాదకర స్థితిలో ప్రయాణం సాగించి, కూళీ పనులకు వెళ్లడానికి ఇష్ట పడుతున్న కూళీలు, గ్రామ సమీపంలోని ఉపాధి పనులకు వెళ్లడానికి మాత్రం ఆసక్తి చూపడం లేదని పెర్కొంటున్న అధికారులు లోపం ఎక్కడుందన్న విషయాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. అధికారుల అలసత్వం ఉపాధి కూళీలకు శాపంగా మారింది .. ఎటు వంటి పనులు లేక, తినడానికి తిండిలేక అకలితో అలమటిస్తున్న ఉపాధి కూళీలకు పనులు కల్పించ దంలో అధికారులు విఫలమయ్యారు. దీంతో కూళీలకు వలసలు తప్పడం లేదు. "అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని" అన్నచందంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో నిధులు పుష్కలంగా వున్నా, కేవలం అశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కూళీలకు ఉపాధి కరువైపోతోంది. వేసవి సీజన్ ప్రారంభమై నెల రోజులు పూర్తవుతున్నా నేటికీ కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభం కాలేదంటే అధికారుల నిర్లక్ష్యం ఏపాటిదో అర్థమవుతోంది. కొలిమిగుండ్ల మండలంలో మొత్తం 12000 మంది జాబ్‌కార్డు

# మండల స్థాయి సమస్యలు జిల్లా స్థాయికి ఎందుకు వస్తున్నాయి : జిల్లా కలెక్టర్ జి.సృజన

**: స్పందన కంటి తుడుపు చర్య కాదు... సీరియస్ గా తీసుకోవాలి**
**: ప్రజలకు మన అవసరం చాలా ఉందని అధికారులు గుర్తించాలి**

**కర్నూలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
మండల, సచివాలయాల స్థాయిలో పరిష్కరిం చాల్సిన సమస్యలు జిల్లా స్థాయికి ఎందుకు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ప్రశ్నించారు. సోమవారం కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం తొలి అధికారిక కార్యక్రమంగా సునయన ఆడిటోరి యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన వినతులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 30, 40 సమస్యలు చూశాను.. ఇందులో 90 శాతం మండలాలు, సచివాలయాల్లో పరిష్కరిం చాల్సిన చిన్న చిన్న సమస్యలే... సచివాలయ వ్యవస్థ



వచ్చి మూడేళ్ల అయింది. అక్కడ పరిష్కరిస్తే ఇక్కడికి ఎందుకు వస్తున్నాయి అని జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్న అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. స్పందన అంటే కంటి తుడుపు చర్య కాదని, ఈ కార్యక్రమాన్ని అధికారులు సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. పరిష్కరించలేకపోతే ఏ కారణం వల్ల పరిష్కారం చేయలేకపోయాలో ఎండా ర్స్మెంట్ లో స్పష్టంగా చెప్పాలన్నారు.. అలా చెప్తే ప్రజలు మళ్లీ మన వద్దకు రారని కలెక్టర్ సూచించారు.. అలాగే సమస్య పరిష్కరించే అధికారికి కాకుండా ఇతర శాఖలకు పంపిస్తే ఆ ఫిర్యాదు రిజెక్ట్ అయి, ప్రజలను పదే పదే అధికారుల చుట్టూ తిప్పుకున్నట్లవుతుందని, తద్వారా సమస్యకు పరిష్కారం ఇవ్వకపోగా మనమే సమస్య కాకూడదని కలెక్టర్ హితవు పలికారు.. స్పందన సమస్యలను గడువు లోపల పరిష్కారం ఎంత ముఖ్యమో, నాణ్యమైన పరిష్కారం కూడా అంతే ముఖ్యం అన్నారు. సమస్యలకు ఏ విధమైన పరిష్కారం చూపారో రాండం గా చెక్ చేస్తానన్నారు..సమస్యలకు సక్రమంగా స్పందించని అధికారుల పట్ల చర్యలు తప్పవని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు.. వెనుకబడిన జిల్లాలో ప్రజలకు మన అవసరం చాలా ఉందని అధికారులు గుర్తించాలన్నారు..ప్రజల సమస్యలకు స్పందించాలన్నారు.. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని నేడు సీఎం ప్రారంభిస్తున్నారని, అధికారులు స్పందన కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల స్పెషల్ అధికారుల వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు..సమావేశంలో జిల్లా అధికారులు మరియు మండలాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అమ్మనాన్న చనిపోయారు.. అంగన్‌వాడీ సెంటర్‌లో చేర్చుకోవడం లేదు

**- అధార్‌కార్డు ఉంటేనే... సచివాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదు...**
**- ఆర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి : జిల్లా కలెక్టరు**

**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
నంద్యాల మండలం చాబోలు గ్రామానికి చెందిన బీమన్న అనే అంధుడు తన తమ్ముని కుమారుడు నిరంజన్ మూడు సంవత ్సరాలు ఉన్నాయని అమ్మానాన్న చనిపోయారని బాబును అంగన్‌వాడీ స్కూల్‌లో చేర్పించేందుకు వెళ్లితే అంగన్‌వాడీ టీచర్ అధార్‌కార్డు అడుగుతున్నారని నిరంజన్‌కు అదార్‌కార్డు చేయించుకునేందుకు చాబోలు సచివాలయానికి వందసార్లు వెళ్లినప్పటికి పంచాయితీ సె క్రెటరీ పట్టించుకోవడం లేదని స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన సంఘటన చోటుచేసుకుంది. కూతవేటు దూరంలో ఉన్న చాబోలు సచివాలయంలోఇలాంటి పరిస్థితి ఉంటే జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో? దీనిపై కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ అధికారుల తీరుపై అగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్పందన కార్యక్రమంలో జగనన్నకు చెబుదాం అర్జీలపై సానుకూలంగా స్పందిస్తు నిర్దేశిత గడువులోగ పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను అదేశించారు. స్పందన కార్యక్రమం వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో జరిగింది. డిఆర్వో పుల్లయ ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. గత వారం స్పందన గ్రీవెన్స్‌కు సంబంధించి 43 దరఖాస్తులు ఓపెన్ చేయలేదన్నారు. ఆర్జీదారులకు అర్థమయ్యేలా పరిష్కార వేదిక పంపాలన్నారు. ఏ సచివాలయం నుంచి అధికంగా గ్రీవెన్స్ వస్తున్నాయో అయా సచివాలయానికి తహాశీల్దార్‌లు, ఆర్డీఓలు స్వయంగా వెళ్లి కారణాలను అన్వేషించాలన్నారు. స్పందనలో కొన్ని, వెలుగోడు మండలం బోయరేవుల గ్రామ నివాసి లక్ష్మీదేవి తను వికలాంగురాలి నని సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.



పాములపాడు మండలం మద్దూరు గ్రామ నివాసి ఇబ్రహీం సర్వేనం.433లో 2 ఎకరాల డికెటి భూమి తన పేరు మీద ఉందని ఈభూమిని అమ్ముకునేందుకు ఎన్‌ఓసి మంజూరు చేయాలని కోరారు. శిరివెళ్ల మండలం మహాదేవపురం నివాసి వెంకటన్న తనకు ఇంటిస్థలం మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో 158 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి కలెక్టరుకు అర్జీలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు.



## వంతెనను పరిశీలించిన.. మాజీ మంత్రి కోట్ల

**నందవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో తుంగభద్ర నదిపై నిర్మించిన వంతెనను మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కృషితోనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.6 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. 2009లో తుంగభద్ర నదికి సంభవించిన భారీ వరదల వల్ల నాగలదిన్నె వంతెన కొట్టుకుపోవడంతో తెలంగాణ, రాయలసీమ రెండు ప్రాంతాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలగడంతో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకొని రూ.49 కోట్లతో ప్రతిపాదనలు పంపగా రాష్ట్ర ప్రభుత్వం రూ.42 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. అటుతరువాత తెలంగాణ అప్రోచ్ రోడ్డు పనుల నిమిత్తం రైతుల నుంచి భూ సేకరణ సమస్య ఉండడంతో అలంపూర్ శాసన సభ్యులు అబ్రహం ద్వారా రైతులకు ఒప్పించి నష్టపరిహారం ఇప్పించి పరిష్కరించడంతో రెండు రాష్ట్రాల ప్రజలకు రాకపోకలకు మార్గం సుగుమం అయిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కె పార్థసారధిరెడ్డి, ఎమ్మిగనూరు అరవీటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి కెవి కృష్ణారెడ్డి, పెద్దనెలటూరు పరమేశ్వర్‌రెడ్డి, బనవాసి అదినారాయణరెడ్డి, కదిరికోట అదెన్న, వక్ఫ్‌బోర్డు మాజీ డైరెక్టరు జి అల్తాఫ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాచాని శివకుమార్, వెంకటేశ్వర్‌రెడ్డి, బుదూరు రాఘవేంద్రారెడ్డి, నందవరం మండల నాయకులు ముగతి వీరారెడ్డి, సోమలగుదూరు కమలనాభ రెడ్డి, జోహరాపురం సంజీవరెడ్డి, గంగవరం వీరుపాక్షిరెడ్డి, రాయచోటి సుధాకర్‌రెడ్డి, మారెప్ప, నాగలదిన్నె సతన్న, కనకవీడు పెద్ద వీరన్న, పార్వతమ్మ, మాజీ సర్పంచ్‌లు బోయ రంగముని, ఈరన్న, మాజీ ఎంపిటిసి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**: జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
కలెక్టరేట్ ఆవరణంలో గోడలపైన ఉమ్మి వేస్తే కఠిన చర్యలు తప్పదని మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్ఓ, డ్వామా, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, డిఆర్డిఎ, ట్రెజరీ, సిపిఓ, ఎలక్షన్ సెల్ మరియు సెక్షన్ ఆఫీస్ లను కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలను పరిశీలిస్తూ కార్యాలయాలలో వెంటిలేషన్ చాలా డల్ గా ఉందని ఇలా ఉంటే పనులు ఎలా చేసుకుంటారని, వెంటిలేషన్ మరియు లైటింగ్ ఉంటే సిబ్బంది పనిచేయడానికి చాలా ఉత్సాహంగా ఉంటారని, ఎటువంటి లీకేజ్ అవ్వకుండా వైట్ వాష్, పురుషులు మరియు స్త్రీలకు సంబంధించి వాష్రూమ్స్ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పశు సంవర్ధక శాఖ కార్యాలయం శుభ్రంగా ఉందని కలెక్టర్ ప్రశంసించారు. కార్యాలయ ప్రాంగణంలో ఎటువంటి పోస్టర్లు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో అమర్చిన సిసి కెమెరాల పనితీరు ఎలా ఉందని జిల్లా రెవెన్యూ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ నాగేశ్వరరావు, సిపిఓ అప్పలకొండ, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి కృషి చేస్తాను

**: కర్నూలు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జి. సృజన.**

**కర్నూలు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**
వెనుకబడిన కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రం లో మంచి జిల్లాగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సర్వమత ప్రార్థనల అనంతరం ఉదయం 9.37 గంటలకు కలెక్టర్ గా జి.సృజన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు కలెక్టర్‌గా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. చాలా ప్రతిష్టాత్మకమైన, ప్రముఖమైన జిల్లాకు కలెక్టర్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లాల విభజన అనంతరం కర్నూలు జిల్లా చాలా వెనుకబడిన జిల్లా గా ఉందని, చాలా సమస్యలు ఉన్నాయని, చేయవలసిన పని చాలా ఉందని తెలిపారు.. తాను ఈ ప్రాంతంలో పని చేయలేదని, ఎక్కువగా వైజాగ్, కృష్ణా జిల్లాల్లో పని చేశానని తెలిపారు..ఈ ప్రాంతంలో ఉన్న సానుకూలమైన అంశాలు, బలహీనతలు అన్నింటినీ సమగ్రంగా తెలుసుకుంటానని, అలాగే జిల్లాకు ప్రత్యేకంగా కావలసిన అవసరాలపైన, ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలైన హౌసింగ్, రీ సర్వే తదితర కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు.. తొలుత కలెక్టరేట్ కు వచ్చిన నూతన కలెక్టర్ కు నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్వో నాగేశ్వర రావు, జిల్లా అధికారులు పూల గుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు..



# రౌడీషీట్స్ ఎత్తేయడానికి భారీ కసరత్తు..?

**(మొదటి పేజీ తరువాయి ) :** కర్నాటక సరిహద్దులో ఉన్న ఆదోని నియోజకవర్గంలో జరిగే అక్రమాలు అనేకం. సరిహద్దు రాష్ట్రం నుండి అక్రమ మద్యం గుట్కా,మట్కా,గ్యాంబ్లింగ్ తదితర అక్రమ వ్యవహారాలు కోకొల్లలు. కొన్ని అసాంఘిక శక్తులు తమ అక్రమాలు యధేచ్ఛగా కొనసాగిస్తూ సమాజంలో చలామణి అవుతున్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల వెనుక ఆకురౌడీలు, గూండాలు,రౌడీషీటర్లు కూడా ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. పెద్దపెద్ద క్రైం కేసుల్లో పట్టుబడి కోర్టులో నింధితులుగా,రౌడీ షీటర్లుగా రుజువు అయిన వారు నెలలు,సంవత్సరాలు జైలు శిక్షలు చిక్కి, మగ్గి ఉన్న రౌడీషీటర్లు కోర్టుల చుట్టూ,పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరుగుతూ మన సమాజంలో మనచుట్టూనే ఉంటున్నారు. వీరు రౌడీషీటర్లా..?అని ఎంతోమంది ప్రజలకు తెలియదు కూడా. ఎందుకంటే వీరిలో చాలామంది ఎప్పటికప్పుడు ఏ ఎండకు ఆ గొడుగు అన్న చందంగా చాలా వరకు ఖద్దరు పంచన చేరి తూలుతుంటారు. ఇటువంటి రౌడీషీట్స్ సంఖ్యను ఈ మధ్య కాలంలో నేతలు,ఖాకీలు లెక్కవేసి డీల్ కుదిరించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. విశ్వాసం పొందిన వాల్లో ఈ కేసుల నుండి విముక్తి కలిగించడానికి,మంచి నగవడిక,సత్ప్రవర్తన అనే కోణంలో వీరి విముక్తికి వ్యవహారం తెరముందుకు తీసుకుని వచ్చారు. ఇక్కడే డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒ ఖాకీ రౌడీషీటర్లు ఒక్కొక్కరి దగ్గర లక్షల్లో కాసులు దండుకునే కార్యక్రమానికి భారీ స్కెచ్ వేసినట్లు సొంత శాఖలోనే చర్చనీయాంశంగా మారింది. నేను చెప్పిందే వేదం..ఏ పేరు తొలగించాలన్నా.. పొందుపరచాలన్నా.. నాకు లెక్క అందితేనే మీకు మోక్షం అన్న చందంగా ఆ ఖాకీ చెబుతున్నట్లు తెలుస్తుంది. ఈ ముడుపు లెక్కల విషయం పక్కనపెడితే ఇంతకీ రౌడీషీటర్లలో మంచి నడవడిక కుటుంబంపైన ప్రేమ,సమాజం పట్ల భాద్యత,జీవిత పరమార్థం తెలుసుకుని నిజంగా మారిపోయారా..అనేది దాలర్ల ప్రశ్న. సత్ప్రవర్తన నిజమైతే వారి కుటుంబాలకు మేలే కానీ ఖాకీలు,కాసులకు కక్కుర్తిపడి రౌడీషీటర్లను సమాజంలోకి తోస్తే మాత్రం చట్టం సహించదు..!

# ‘ఉపాధి’ కరువు

**(మొదటి పేజీ తరువాయి ) :** కలిగిన కూలీలు వుండగా, 1200 మందిని కూడా ఉపాధి పనుల వైపు మల్లించలేని స్థితిలో ఎన్‌అర్‌జిఎస్ అధికారులు వుండడం వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో ప్రతిఒక్కరికీ ఉపాధి కల్పించాలని ఓవైపు జిల్లా కలెక్టర్, డ్వామా అధికారులు హెచ్చరిస్తున్నా పరిస్థితిలో ఇసుమంత యినా మార్పు కానరావడంలేదు.

**ప్రతి రోజు 4వేల మందికి పైగా కూలీలు వలస:** మండలంలోని కనకాద్రిపల్లె, మీర్జాపురం, అంకిరెడ్డి పల్లె, చింతలా యపల్లె, ఇటిక్యాల, కొలిమిగుండ్ల, ఎర్రగుడి, తిమ్మనాయిని పేట తదితర అనేక గ్రామాల్లో ప్రతి రోజు 4వేల మందికి పైగా కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి కూలిపని చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అయాగ్రామాల ప్రజలు వాపోతున్నారు. కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి కడప జిల్లా మైలవరం, పెద్దమొడియం, దొడియం తదితర గ్రామాలతో పాటు, అనంతపురం జిల్లా లోని యాడికి, తాడిపత్రి మండలాల్లోని పలు గ్రామాలలో మిర్చి పంట కోయ డానికి వేలాది మంది కూలీలు వలస వెళుతున్నారు. మరోవైపు జిల్లాలోని సంజామల, కోవెలకుంట్ల మండలాలకు చెందిన పలు గ్రామాల్లోని రైతు పనులకు కూలీలు వలస వెళుతున్నారు.

**ప్రమాదకరంగా కూలీల ప్రయాణం:** మండలంలోని వివిధ గ్రామాల నుండి పొట్ట కూటి కోసం వేలాది మంది కూలీలు వలస వెళుతుండగా, వీరి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వలస కూలీల ప్రయాణాన్ని చూస్తే ప్రయాణం కత్తి మీద సాము లాంటిదేనని చెప్పక తప్పదు. మూడు చక్రాలు, నాలుగు చక్రాల ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణం చేస్తుండడం, ప్రాణాలతో చెలగాటంగా మారింది. గతంలో వలస కూలీల ఆటోలు ప్రమాదాల బారిన పడి కూలీలు మృతి చెందిన, గాయపడిన సంఘటనలు అనేకం వున్నాయి. 5మంది ఎక్కాల్సిన ఆటోలో 20నుండి 30మంది, 10మంది ఎక్కాల్సిన ఆటోలో 30నుండి 40మంది ప్రయాణం చేస్తుండటం చూస్తే ఎంత ప్రమాదమో అర్థమవుతుంది. ఉన్న గ్రామాల్లో పనులు లేక క్రపమాదమని తెలిసినా ప్రయాణం తప్పడం లేదని ఉపాధి కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి ప్రాధాన్యత కల్పించి, కూలీల వలసలను ఆపాల్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు కోరుతున్నారు.

## పదవతరగతి పరీక్షల్లో 345 మంది విద్యార్థులు గైర్హాజరు

**(మొదటి పేజీ తరువాయి ) :**ఓపెన్ స్కూల్ ఇ ంటర్, పదవ తరగతి పరీక్షల్లో ఒకరి బదులు మరొకరు పరీక్ష: సార్వత్రిక విద్యాపీఠం 10వ తరగతి, ఇంటర్ పరీక్షల్లో భాగంగా జిల్లాలో అన్ని సెంటర్ల యందు పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఆత్మకూరులోని ఓపెన్‌స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షకు సెంటర్‌లో ఒకరిబదులు మరొకరు పరీక్ష రాస్తుంటే అనుమానంతోపట్టుకోవడం జరిగింది. కేసు బుక్‌చేయడం జరిగింది. పరీక్షలు 10వ తరగతి 6 పరీక్షా కేంద్రాల్లో 967 మంది విద్యార్థులకు గాను 872 మంది హాజరుకాగ 95 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ 8 పరీక్షా కేంద్రాల్లో 645 మంది విద్యార్థులకు గాను 583 మంది హాజరు కాగ 62 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అధికారులు 14 పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. నేడు బైజ్యూస్ బోధించే 8వ తరగతి ఉపాధ్యాయులకు శిక్షణ: జిల్లాలోని అని ్న ప్రభుత్వ యాజమాన్యాల కింద నడిచే పాఠశాలల్లో 8వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులందరికి కర్నూలు డైట్ ప్రిన్సిపాల్ అధ్వర్యంలో వెబెక్స్ శిక్షణా కార ్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఇఓ అనురాధ తెలిపారు. 11వ తేది మధ్యాహ్నం 12.15 నుంచి 1 గంట వరకు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, బండిఆత్మకూరు, బనగానపల్లె, బేతంచెర్ల, చాగలమర్రి, డోన్ మండలాల ఉపాధ్యాయులకు, 2.15 నుంచి 3 గంటల వరకు మూడవ సెషన్ 3.15 నుంచి 4 గంటల వరకు అయా మండలాల్లోని 8వ తరగతి బోధించే ఉపాధ్యాయులను బైజ్యూస్ వెబెక్స్ శిక్షణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయా సమయాల్లో ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా విద్యాశాఖాధికారులు అదేశాలు జారీచేశారు.

## వాల్మీకి విగ్రహానికి రూ.25,000 విరాళం

**మంత్రాలయం,ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న వాల్మీకి విగ్రహానికి చిలకలడోణ వీరారెడ్డి కుమారులు జనార్ధన్‌రెడ్డి రూ.25,000 విరాళంగా అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలు ఎసందర్భంగా ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు.వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి చేతుల మీదుగా వాల్మీకి సోదరులకు అందజేశారు.ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ రాంపురం రెడ్డి సోదరులు వాల్మీకి సోదరులకు అన్నిరకాల సహాయ సహకారాలు అందించడమే కాకుండా రాజకీయంగా కూడా పదవులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.కావున రాబోయే ఎన్నికలలో సైతం వై.బాలనాగిరెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య,వైస్ ఎంపిపి రాఘవేంద్ర,నాయకులు వెంకటరెడ్డి,వికెసి రఘు వాల్మీకులు పాల్గొన్నారు.



## పేదల పింఛన్లు తొలగించడానికి విద్యుత్ యూనిట్ల లింకు

**మిడుతూరు, ఏప్రిల్10, ప్రభాతవార్త ;** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పెన్షన్ తొలగించడానికి పెన్షన్‌ల అర్హతకు విద్యుత్ యూనిట్ల లింకు పెట్టాడని ఇది పేదలను వంచన చేయడానికేనని మండల టీడీపీ కన్వీనర్ కాతారమేష్‌రెడ్డి అన్నారు. మిడుతూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఖాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ హయాంలో మాజీ సీఎం చంద్రబాబు విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. ప్రస్తుతం ఏదో ఒక కారణంతో వివిధ పద్ధతుల ద్వారా విద్యుత్ చార్జీలు పెంచి వైకాపా ప్రభుత్వం పేదలని ఇబ్బంది పెడుతుందన్నారు. గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల మేలు కోరి ఉచిత విద్యుత్‌పై తొలి సంతకం చేయగా, ఆయన తనయుడు సీఎం జగన్ రైతుల పొలాలకు సంబంధించిన మోటార్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేసి రైతులకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని కాతా రమేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వంగాల శివరామ్‌రెడ్డి, నాగేంద్రుడు, నాగలూటి రవి, సుభాన్, ఇద్రూస్, మనోహరరెడ్డి, హరిసర్వోత్తమరెడ్డి, సర్వోత్తమరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ధర్నా

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా సోమవారం టిడిపి నాయకులు జూపాడుబంగ్లా విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఇచ్చిన పిలుపు మేరకు నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్రశివానంద రెడ్డి,పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అదనపు డిపాజిట్ల పేరుతో ఏడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వైకాపా ప్రభుత్వానికి ప్రజలు బుద్దిచెపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియం వెంకటేశ్వర్లయాదవ్,గిరీశ్వరరెడ్డి, రవికాంత్, సుధాకర్, వెంకటేశ్వరావు(బాబు) తదితరులు పాల్గొన్నారు.



## హాలహర్విలో బైక్‌ల వేలం

**హాలహర్వి,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో బైక్‌లను సోమవారం ఆలూరు సిఐ ఈశ్వరయ్య,ఎస్‌ఐ విజయ్‌కుమార్‌ల ఆధ్వ ర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో హాలహర్వి,ఆలూరు,చిప్పగిరి, హొళ గుంద మండలాలకు సంబంధించిన బైక్‌లను వేలంపాట నిర్వహించారు. వివిధ కేసుల్లో సీజ్ అయిన వాహనాలకు వేలం పాట నిర్వహించినట్లు సిఐ తెలిపారు. మొత్తం 66వాహనాలకు గాను రూ.7,26,630లు నగదు వచ్చినట్లు తెలిపారు. వేలం పాటలో దక్కించుకున్న వాహనాలను వేలంపాటదారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

## జగనన్నతోనే బంగారు భవిష్యత్తు..

**తుగ్గలి,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు జగనన్నతోనే సాధ్యమని ప్రజలు పూర్తిగా విశ్వసిస్తున్నారనిఇ సచివాలయ కన్వీనర్ ఊటకంటి అమర్ నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కనుముకుంట్లలో మా నమ్మకం నువ్వే జగనన్న మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ మండల కన్వీనర్లు,గృహసారథులు,వాలంటరీలతో కలిసి గృహాలను సందర్శించారు. ప్రభుత్వ పాలనపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. ప్రజల అంగీకారంతో స్టిక్కర్లను గోడలపై అంటించారు. ఈ కార్యక్రమంలో చిన్న కృష్ణ నాయక్,బాబు నాయక్, గృహసా రథులు, వాలంటరీలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి : తెదేపా

**– వెల్దుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసనకు దిగిన తెదేపా శ్రేణులు..**



**వెల్దుర్తి,ఏప్రిల్10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని జిల్లా తెదేపా సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌లు డిమాండ్ చేశారు. వెల్దుర్తి తెదేపా కార్యాలయం నుంచి సోమవారం ర్యాలీగా బయలుదేరిన తెదేపా నాయకులు,కార్యకర్తలు జాతీయరహదారిలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు.అక్కడ వారు ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో విద్యుత్ బాదుడు రూ.57వేల కోట్లు చేరిందన్నారు.సామాన్యులు,మద్యతరగతి కుటుంబీకులు విద్యుత్ బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.విద్యుత్ చార్జీలు తగ్గించని పక్షంలో తెదేపా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమం చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా సీనియర్ నాయకులు బొమ్మన శివశంకర్‌రెడ్డి,వెల్దుర్తి మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,నాయకులు వీరభద్రుడు,సూదేపల్లి జయ రాముడు ,మెకానిక్‌నారాయణగౌడ్, రామచంద్రనాయుడు,రామక్రిష్ణఆచారి, పేరేముల‌మధుసూధన్‌రెడ్డి, అమర్‌నాథ్‌గౌడ్, శశి,తిరుమలేష్‌గౌడ్, యం.బజారు.చిన్నగోపాల్‌గౌడ్, మోష,హనుమన్న,మోహన్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, చంద్రుడు,అనసూర్యుడు, దేవదానం,అగ్గిరాముడు, రాఘవేంద్ర,సూరినాయుడు, రాంబాబు, రాజరమేష్, సతీష్,కిరణ్,చందు తదితరులు పాల్గొన్నారు.

## గడివేముల నూతన ఎంపీడీఓగా శివమల్లేశ్వరప్ప

**గడివేముల, ఏప్రిల్10, ప్రభాతవార్త ;** గడివేముల మండల నూతన ఎంపీడీఓగా సి.శివమల్లేశ్వరప్ప (ఫుల్ అడిషనల్ చార్ జ్) సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో సంజామల మండలంలో ఈఓపీఆర్‌డీగా పనిచేశారు. అలాగే గతంలో గడివేములలో పనిచేసిన ఎంపీడీఓ విజయసింహారెడ్డి సెలవుపై వెళ్లినట్లు అధికారులు తెలిపారు. నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన శివమల్లేశ్వ రప్పకు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



## పెంచిన విద్యుత్ బిల్లులపై టీడీపీ నిరసన సెగ

**కోడుమూరు,ఏప్రిల్ 10, ప్రభావార్త :** రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ తలపెట్టిన విద్యుత్ బిలుల బాదుడే బాదుడే కార్యక్రమంలో భాగంగా సోమవారం కోడుమూరులో టీడీపీ శ్రేణులు స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో నిరసన సెగ వినిపించారు. ముందుగా టీడీపీ శ్రేణులు స్థానిక కోట్ల సర్కిల్ నుంచి ట్రాన్స్‌కో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు నాల్గేళ్లుగా వైకాపా ప్రభుత్వం వరుసగా విద్యుత్ బిల్లులను పెంచుతూ వినియోగదారులను బాదుతోందని తీవ్రస్థాయిలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అదోగతి పాల్‌చేశారని టీడీపీ శ్రేణులు ఆందోళనవ్యక్తం చేశారు.



## వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**గోనెగండ్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు మండల టీడీపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.జాతీయ టీడీపీ పార్టీ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు స్టేట్ కాల్ ఆదేశాల మేరకు అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశానుసారం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ స్థానిక గోనెగండ్లలోని టీడీపీ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి విద్యుత్ సబ్‌స్టేషన్ (ఎడిఇ) కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సర్పంచ్ పి.హైమావతి, మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, మాజీ ఎంపీపీ గాజులదిన్నె హనుమంతు,నూరఅహ్మద్,బేతళ బడేసాహెబ్,రామాంజినేయులు, రమేష్‌నాయుడు, ఫక్రుద్దీన్ లు మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలన్నీ తగ్గిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలు పెంచుకుంటూ పోతూ సామాన్య ప్రజలపై భారం మోపుతూ వారి నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు.మాట తప్పను,మడమ తిప్పను అని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడలకు ఉరితాళ్లు బిగించే కార్యక్రమానికి జగన్ ప్రభుత్వం పూనుకుందని మండిపడ్డారు.వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని లేని యెడల రాబోవు రోజులలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చేపుతారని అన్నారు.ఈకార్యక్రమంలో శ్రీధర్‌నాయుడు, మిన్నల్లా,భారతం రహంతుల్లా,కొండల్ షఫి,ఫకృద్దీన్,అడ్వకేట్స్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, రమేష్‌ఆచారి, చంద్ర,ప్రభాకర్,కందనాతి షేక్షవలి,రామాంజిని,ఉట్ల రంగస్వామి,కులుమాల చాంద్‌భాషా, రాముడు,ఎర్రబాడు శ్రీనివాసులు,శివన్న,అబ్దుల్,రాముడు,మదీనా తదితరులు పాల్గొన్నారు.



## పల్లె సమస్యలుంటే చెప్పండి పరిస్కారమునకు శ్రమిస్తాం

**కోవెలకుంట్ల,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** వేసవి కాలం అరంభము అయిందని ఎక్కడైన త్రాగునీరు ఇతర సమస్యలుంటే చెప్పాలి వాటి పరిస్కారము కోసం తన వంతు బాద్యతగా శ్రమిస్తానని యంపిపి భీమిరెడ్డి రమాదేవి కోరారు. సోమవారము కోవెలకుంట్ల మండల పరిషత్ కార్యాలయంలో యంపిపి భీమిరెడ్డి రమాదేవి అధ్యక్షన మండల సర్వసభ్యసమావేషము సాయంత్రము 3.30నిమిషాలకు నిర్వహించారు. ఈసందర్భముగా యంపిడిఓ మహమ్మద్‌దౌలా అంజె ప్రకారము అధికారులను ప్రశ్నించారు అనంతరము యంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో ఏవైన సమస్యలున్నా సభ దృష్టికి తీసుకుని రావాలనికోరారు. మీరు సమస్యలు పెట్టుకుని ఏమి చెయ్యలేదంటే సభ దృష్టికి తీసుకుని రాకుంటే ఎవరు ఏమి చెయ్యలేరనిఒ కావున మీ గ్రామాల్లో ఉన్న సమస్యలు వివరించాలని కోరారు.అలాగే తల్లిదండ్రి లేని పిల్లలకు కేంద్రము ఏండికి రూ 4000రూపామలు అందిస్తున్నది అ పథకము మీమీ గ్రామాల్లో దిక్కులేని వారికి వర్థింప చేయాలని కోరారు. దీనికి ఈ నెల 15వ తేది చివరి గడువని చెప్పారు. కావున అనాదాలకు మనము చెయ్యలేకపోయిన చేసే మార్గమునకు దోహద పడాలని అమె కోరారున ఈకార్యక్రమంలో అన్ని శాఖల అదికారులు పాల్గొన్నారు.



## పట్టణ వ్యవసాయ కూలీలకు ఉపాదిహమి పనులు కల్పించాలి

**ఆత్మకూరు ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణం ఉపాదిహమి చట్టాన్నిఆత్మకూరు మున్సిపాలిటిలో అమలు చేసి వ్యవసాయ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని సిపియం పార్టి పట్టణ కార్యదర్శి ఎ రణదీర్,పట్టణ నాయకులు షేక్ ఇస్మాయిల్ సంబందిత అధికారులు,ప్రజాప్రతినిదులు కోరారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కేరళ,త్రిపుర రాష్ట్రలలో వామపక్ష ప్రభుత్వ పాలనలో అమలుచేయాలని అందుకు ఆయారాష్ట్రలు అప్పుడే చట్టాలను కూడ చేశాయని అన్నారు.త్రిపురలో త్రిపుర పట్టణ ఉపాది పథకంఅని అమలు చేశారు. ఆయా రాష్ట్రలా మాదిరి ఆంధ్రప్రదేశ్‌లో కూడ మున్సిపల్ పట్టణాలలో ఎవరో ఒకరి స్వాతంత్ర సమరయోదిని పేరుతో అమలు చేయాలని వేసవి కాలం ప్రారంబం కావడంతో ఉపాది లేక వ్యవసాయ కూలీలు వలసపోతున్నారు. కావున ఆత్మకూరు మున్సిపాలిటిలో కూడ 24 వార్డులలో కూడా వ్యవసాయ కూలీలు అదికంగా ఉన్నారు.కావున ఆత్మకూరు పట్టణంలో ఉపాదిహమి చట్టం పనులు ప్రారంబి ంచి వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపియం పార్టి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో శివుడు,గణపతి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండ తహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్

**దేవనకొండ,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** దేవనకొండ తహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్ సోమవారం పదవీ భాద్యతలు స్వీకరించారు. ఇంచార్ జ తహశీల్దార్‌గా పనిచేస్తున్న సుదర్శనం స్థానంలో రెగ్యులర్ తహశీల్దార్ వెంకటేష్ నాయక్ విధుల్లో చేరాడు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఓలు,రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ విఆర్‌ఓలు ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటి సమస్యలను అప్పుడే పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా మండల ప్రజలు,రైతులు ఏవైన సమస్యలుంటే మధ్య దళారులను ఆశ్రయించకుండ నేరుగా తమను సంప్రదించాలన్నారు.

## రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

**– తెదేపా మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య**

**హొళగుంద,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని తెదేపా మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య,ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,సీనియర్ నాయకులు పూజారి రామలింగలు డిమాండ్ చేశారు. సోమవారం ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్ జ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు హొళగుందలోని స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద తెదేపా నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ 2014లో 1.2మిలియన్ యూనిట్లు ఉండేదన్నారు. 2019లో నారా చంద్రబాబునాయుడు లోటు నుండి మిగులు విద్యుత్ తెచ్చిన ఘనత టిడిపిదేనన్నారు. రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి మొత్తం రూ.57.188కోట్ల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో జన్‌కో.సిజిఎస్‌లలో 1యూనిట్ విద్యుత్ సరాసరి రూ.5లకు వస్తుందన్నారు. కానీ ప్రభుత్వ సంస్థల్లో విద్యుత్ ఉత్పత్తి చేయకుండ నిలిపివేసి కమీషన్ల కోసం ప్రస్తుతం ఒక యూనిట్ ధర రూ.9లు పెట్టి బహిరంగంగా మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారన్నారు. బహిరంగ కొనుగోళుల రూ.12,200కోట్లు ఖర్చు చేశార న్నారు. వేసవిలో ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలన్నారు. వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహి స్తామని వారు హెచ్చరించారు. అలాగే ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే 24గంటల్లో వాటిని పునరుద్దరించాలని అధికారులకు విన్నవించారు. మోటర్లకు మీటర్లు బిగిస్తే వాటిని పగలగొడతామని హెచ్చరించారు. ప్రజలు, రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యపై తెదేపా అహర్నిషలు పోరాడుతుందన్నారు. అనంతరం విద్యుత్ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బజారి,హుసేని,గజ్జహళ్లి నబీరసూల్ ,రమేష్,సలీం,టి గాదిలింగప్ప, టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులు మల్లికార్జున, పెద్దహ్యాట వీరేష్,ఐ టిడిపి తాలుక కార్యదర్శి హనుమంతు,యువ నాయకులు మోయిన్,సాయిభేష్,హబీబుల్లా, మంజునాథ్ గౌడ్,తిక్కస్వామి,అనుబంధ సంఘాల నాయకులు,తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విధ్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టి.డి.పి. జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు ఏళ్ళలో 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై కోట్లాది రూపాయల భారం మోపారని, అంతేకాక రైతులకు ఉరితాడులా వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగిస్తామని ప్రకటించారని ఇది రైతులకు ఉరితాడులాంటిదని ఆయన తెలిపారు. జగన్ పాలనలో అభివృద్ధి 30 ఏళ్ళ వెనక్కి పోయిందని, సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి విశాఖపట్నంలో మరియు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో భూదందా కొనసాగిస్తూ ఇసుక మాఫియా,లిక్కర్, గంజాయి మాఫియా నిర్వహిస్తూ దోచుకోవడం దాచుకోవడం అనే నినాదంతో పరిపాలన కొనసాగిస్తూ ఉంటే ఇక్కడి నాయకులు రౌడీ షీటర్ల, భూకబ్జాల, మున్సిపల్ పరిధిలో స్థలా కబ్జాలు చేస్తూ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీంతో ప్రజలు విసుగుచెంది నారా చంద్రబాబునాయుడు పాలన కావాలంటున్నారని, 2024లో టి.డి.పి.అధికారం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షకీల్‌అహ్మద్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, మండల పార్టీ కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఐ.టి.డి.పి. ముర్తుజావలి, లీగల్‌సెల్ నాయకులు జాకీర్‌హుస్సేన్, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, పట్టణ టి.డి.పి.అధ్యక్షులు నిమ్మకాయల రాజు, తెలుగుయువత నాయకులు మద్దిలేటి, బీసి సెల్ అధ్యక్షులు చింతా వేణుగోపాల్, కళాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు భూములు పంచాలి

**నందికొట్కూరు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** అన్యాంత క్రాంతమవుతున్న భూములను మండల పరిధిలోని మల్యాల గ్రామంలో అర్హులైన పేదలకు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసిల్దార్ రాజశేఖర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మల్యాల గ్రామంలో తిప్ప సర్వే నెం.172లో ఉన్న 300 ఎకరాల ప్రభుత్వ భూమిని 2011లో గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ కులాలకు చెందిన పేదలు కంప చెట్లు తొలగించి సాగు చేయడం జరిగిందన్నారు. గతంలో అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి కబ్జా అవుతున్న భూములను పేదలకు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, కె.బాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, బి.ఉస్మాన్, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



## వృద్దురాలి ఫించన్ స్వాహా చేసిన వాలంటరీ

**మద్దికెర,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** అవ్వ,తాతలలో ప్రతి నెల ఆనందం చూడాలని ఉదయం సూర్యుడు ఉదయించగానే అవ్వ,తాతల గడప దగ్గరికి వెళ్లి వాలంటరీ నవ్వుతూ అవ్వతాతలకు ఫించన్ అందచేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించినప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల పంపిణీకి నోచుకోవడం లేదు. వెన్నముకలాంటి వాలంటరీలు ప్రభుత్వానికి మచ్చ తీసుకొస్తున్నారు. మండల పరిధిలోని ఎం అగ్రహారం గ్రామంలోని ప్రవీణ్ అనే వాలంటీర్ కడవల ఈరమ్మ అనే వృద్దురాలి ఫించన్‌ను గడిచిన 3నెలలకు గాను ఈ నెల ఫించన్ మాత్రమే ఇవ్వడం జరిగింది. మిగతా రెండు నెలల ఫించన్ అడుగగా ఆ డబ్బులను వేరేవాళ్లకు ఇచ్చాను వారిచ్చిన వెంటనే ఇస్తాను అని కల్లిబొల్లి మాటు చెబుతూ కాలయాపన చేయడం జరిగింది. పంచాయతీ సెక్రటరీ సంజప్పను అడుగగా మాకు కూడా సరిగా రెస్పాన్స్ కావడం లేదని సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ వాలంటరీపైన ఇలాంటి చాలా రకమైన ఆరోపణలు ఎదురై ఉన్నాయి. అయినా అధికారులు ఇతను సస్పెండ్ చేయకుండ ఎందుకు పెట్టుకున్నారోనని వైసిపి నాయకులు,అధికారుల బలంతోనే విధుల్లో ఇంకొ కొనసాగుతున్నారని ప్రజలంతా చర్చించుకుంటున్నారు. తక్షణమే ఈ వాలంటరీని సస్పెండ్ చేయకపోతే పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్ ఈఓఆర్‌డి మద్దిలేటికి వినతిపత్రం అందచేశారు.



## జగన్ ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

**– టిడిపి మండల కన్వినర్ అశోక్ యాదవ్**

**ఆలూరు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త :** జగన్ ప్రభుత్వంలో విచ్చలవిడిగా పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని టిడిపి మండల కన్వినర్ అశోక్ యాదవ్ అన్నారు. సోమవారం ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ముందు జగన్ ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2019 నుండి జగన్ ప్రభుత్వం ఇప్పటివరకు 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అప్పులు తెచ్చి మొత్తం 57.188కోట్ల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో జన్‌కో,సిజిఎస్‌లో ఒక యూనిట్‌విద్యుత్ సరాసరి రూ.5లకే వస్తుందన్నారు. కానీ ప్రభుత్వ సంస్థలలో విద్యుత్ ఉత్పత్తి చేయకుండ నిలిపివేసి కమీషన్ల కోసం ఒక యూనిట్ సరాసరి రూ.9లు పెట్టి బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేశారని మండిపడ్డారు. ఈ వేసవిలో ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అలాగే ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే 24గంటల్లోపు వాటిని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ప్రజలు,రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యలపై తెదేపా పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందచేశారు. టిడిపి జిల్లా నాయకులు నరసప్ప,చంద్రశేకర్, బోయ సాధికారిక జిల్లా కన్వినర్ భాస్కర్‌నాయుడు,నాగరాజు,చంద్రశేఖర్,తుంబళబీడు వెంకటేష్, సురేంద్ర, హత్తి బెళగల్ ఈరన్న,ఉగాది రాము,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మిక తనిఖీలు చేసిన ఎం.పి.పి.

**వెలుగోడు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జమ్మినగర్‌లోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలను ఎం.పి.పి.లాలం రమేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.పి.పి. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నిభంధనల మేరకు ఆహారాన్ని ఇవ్వాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం ఆరవ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.ఉపాధ్యాక్షులు శంకర్‌నాయక్, వైకాపా నాయకులు కసారపు రామ్మోహన్‌రెడ్డి, బాస్కర్‌నాయక్, నీల్‌నాయక్, పులి గోవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే పథకాలను అధికారులు నిర్వీర్యం చేయొద్దు



**బనగానపల్లె, ఏప్రిల్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో ఎంపిపి మానసవీణ అధ్యక్షతన ఎంపిడివో శివరామయ్య ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఎంపిడివో ఏ. శివరామయ్య పూలమాలలతో సత్కరించారు. అనంతరం మండలంలోని అన్ని శాఖల అధికారులతో కలిసి మండలంలో జరుగుతున్న అభివృద్ధి మరి యు ఇంకా చేయాల్సి న అభివృద్ధి పనుల మీద ప్రజాప్రతినిధుల సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సుదీర్ఘంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం ఎప్పుడు ఏర్పాటుచేసిన కూడా మండల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు. అలాగే గత మూడు నెలల కింద వచ్చిన సమస్యల పరిష్కారం ఏ మేరకు చేశారో నివేదికలను అధికారులు తీసుకురావాలని ఆయన చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుత్, జాతీయ ఉపాధి హామీ శాఖ, స్త్రీ శిశుసంక్షేమ శాఖలకు చెందిన సమస్యలు ఎక్కువగా సభ దృష్టికి రావడం జరిగిందన్నారు. కాబట్టి అన్ని శాఖల అధికారులు తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఎమ్మెల్యే కాటసాని అధికారులను హెచ్చరించారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి వస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా అభివృద్ధికి సహకరించి మండల ప్రజల మన్ననలను పొందాలని ఆయన తెలిపారు. యాగంటిపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, పాతపాడు ఎంపిటిసి బెడదల రామేశ్వరరెడ్డి, మీరాపురం వై. మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని జోలాపురం గ్రామం వద్ద ఉన్న కుక్కలగంటి చెరువు పంట కాలువలు మరియు ఫీల్డ్ రస్తాలు, దద్దణాల జుర్రేరు ప్రాజెక్టు పంట కాలువలు పూడికతో, ముళ్లపొదలతో ఉండడంతో పంట కాలువల ద్వారా రైతులకు నీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారని వారు సభ దృష్టికి తీసుకువచ్చారు. పశ్చిమ పల్లెల్లో ఈ రెండు చెరువుల ద్వారా రైతులు పంటలు పండించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మిదేవి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, కుర్ణి సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి, బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, పీఆర్ వెంకటేశ్వరరెడ్డి, తులసీరెడ్డి, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, తహసీల్దార్ శ్రీనివాసగౌడ్, ఎంఈవో స్వరూపరాణి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ డివిజనల్ ఇంజనీర్ ఉమాకాంత్‌రెడ్డి, వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, విదు ్యత్ ఏఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ రమణ, మండల ఎంపిటిసిలు తాహెర్ హుస్సేన్, ఖతూన్‌బీ, పసుపల ఎంపిటిసి ఎస్. ఉమామహేశ్వరమ్మ, యాగంటిపల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి, భానుముక్కల పరపతి సంఘం సొసైటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు, తమ్మడపల్లె సర్పంచ్ యన్నం వెంకట్రామిరెడ్డి, రామతీర్థం సర్పంచ్ సురేష్ నాయుడు, మండల ప్రజాప్రతినిధులు చెరువుపల్లె పుల్లయ్య, తిమ్మాపురం అల్లె సురేష్‌రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, మెటికెల నారాయణ, నందివర్గం వీరంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నరాజుపాలెం తండా ఈశ్వర్‌నాయక్, రామకృష్ణాపురం కురువ నాగేంద్ర, వెంకటాపురం తూర్పింటి శ్రీనివాసరెడ్డి, గోవిందిన్నె బండికారి వెంకటయ్య, టంగుటూరు గాలి హనుమంతరెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి, కైప ప్రతాప్‌రెడ్డి, పసుపల సర్పంచ్ మోహన్‌బాబు, క్రిష్ణగిరి సర్పంచ్ చెన్నపురెడ్డి, కోడూరు రామచంద్రారెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, కొత్తపేట కె.వి. సుబ్బారెడ్డి, కుమ్మరి సురేష్, పాతపాడు సత్యంరెడ్డి, చిన్నస్వామి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



**తుగ్గలి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** అర్హతే ప్రమాణికంగా పైసా అవినీతి లేకుండ కుల, మతాలు, పార్టీలు చూడకుండ నేరుగా గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలు చేర్చిన ఏకైక ప్రభుత్వం వైసిపి మాత్రమేనని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ఎస్‌సి కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గుంతాదేవి, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, వైసిపి నాయకుడు గుంతా రఘు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సోమశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకప్పలతో పాటు మరింత మంది నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎస్‌సి కాలనీలోని ఇంటింటికి వెళ్లి వారు సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్దిని వివరించి బుక్‌లెట్ అందచే శారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు తనను కూడా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, మండల సచివాలయ కన్వీనర్ హనుమంతు, రాతన మోహన్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డితో పాటు మరింతమంది వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ టిడిపీ అధ్వర్యంలో పగిడ్యాలలో నిరసనలు

**పగిడ్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు దామోదరరెడ్డి, పుల్యాల వాసురెడ్డి, డాక్టర్ నాగశేషులు, పగడం శేఖర్ అధ్వర్యంలో సోమవారం పగిడ్యాల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా విద్యుత్ ఛార్జీలను పెంచడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వరావు, అశోక్, అంబటి శ్రీనివాసులుచిన్న రాముడు, పండు, ఆవుల శ్రీనివాసులు, ఎల్లస్వామి, గోకారి, విజయ్‌కుమార్, సాంబశివుడు, మిద్దె బాబు, రాంబాబు, తెలుగుదేశం కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి



**మంత్రాలయం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో టిడిపి రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యుత్ ఛార్జీలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పరిపాలనలో పూర్తిగా విఫలమయ్యిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాల వలన సుమారు రూ. 57వేల కోట్లు ప్రజలపై భారం పడిందన్నారు. త్వరలోనే ఈ తుగ్లక్ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, ఎల్లారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, విజయరామిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, చావడి వెంకటేష్, సూగూరు భాస్కర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, తిక్కస్వామిగౌడ్, లక్ష్మయ్య, వట్టెప్ప నరసింహులు, మేకల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సైకో ప్రభుత్వానికి రోజుల దగ్గరపడ్డాయి



**నంద్యాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఇప్పటికేఏడు సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి, 8వ సారి విద్యుత్‌చార్జీలు పెంచడానికి సిద్ధమయి ప్రజల నడ్డి విరుస్తున్న సైకో ప్రభుత్వాని న సమాది కట్టాలని మాజీ ఎమ్మెల్యే, నంద్యాల నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం అదిష్టానం పిలుపుమేరకు నంద్యాల పట్టణంలోని విశ్వనగర్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఎన్‌డిఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈనిరసన కార్యక్రమంలో భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పేదోడి నడ్డివిరచడమే వైసీపీ ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని విద్యుత్‌చార్జీల పెరుగుదలతో అనేక రకాలుగా ధరలు పెరిగి సామాన్యుడి బ్రతుకు దుర్భరమవుతుందని ధ్వజమెత్తారు. సంక్షేమం పేరుతో రూపాయి ఇచ్చి 100 రూపాయలు లాక్కుంటూ ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్నారన్నారు. కొందరికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించి మిగతా వారిని నట్టేట ముంచుతున్నారని ఇప్పుడు జోలేపట్టుకొని ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు అతికిస్తున్నారని ఏ మొఖంతో ఇళ్ళకు స్టిక్కర్లు అతికిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం ఎమ్మెల్యే ఏదో చిన్న సందుల్లో తిరుగుతూ చిన్న రోడ్లు వేస్తు నాడు నేడు అంటూ పోజులిస్తు ఫోటోలు పెట్టడం హాస్యాస్పాదం అన్నారు. మెడికల్ కళాశాల అంటూ ఆర్‌ఎఆర్‌ఎస్ భూములను నిరి ర్వీర్యం చేసి రైతులను మోసగించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపాకు ఎలా దెబ్బకొట్టారో రాబోయే ఎన్నికల్లో ప్రజలు దిమ్మతిరిగేలా ఓటుతో బుద్ధిచెప్పాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు కౌన్సిలర్లు మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబి, శ్రీదేవి, ముడియం కొండారెడ్డి, జయసింహారెడ్డి, మనియార్ ఖలీల్, సగినాల తిమ్మయ్య, వార్డు ఇంచార్జీ జయప్రకాష్, మంజుల సుబ్బరాయుడుతో పాటు అయా వార్డు మెంబర్లు, సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనా న్నరు.

## ఆదోనిలో నేనున్నా అంటున్న కరోనా వైరస్



**ఆదోని రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** ఆదోనిలో రోజురోజుకి కరోనా కేసులు పెరుగుతుండటంతో పట్టణ ప్రజలు ఆందోళనలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలకంతప్ప మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. పరిశుద్ధత ఆరోగ్యానికి మొదటి ఆయుధం అని అలాంటిది పట్టణంలో ఎక్కడ మాలతీయన్ ఆయిల్, పైరేత్రం ఆయిల్, ఎంఎల్ ఆయిల్ వాడుతున్న దాఖలు కనిపించడం లేదన్నారు. కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం మరిచిఇపోయారేమో అనిపిస్తుందని వ్యంగంగా వ్యాఖ్యానించారు. దోమల నివారణకు స్ప్రే చేయడం లేదన్నారు. వీధుల్లో ఫాగింగ్ మిషన్ తిరగడం లేదని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి పట్టణ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే పట్టణ ప్రజలతో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మారుతి రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినాథ్, యువజన నాయకులు దేవిశెట్టి వీరేష్, ఐఎన్‌టియుసి ఇర్ఫాన్, సుంకన్న, షేక్షావలి తదితరులున్నారు.

## స్పందనలో వచ్చిన అర్జీలను ఏ అధికారి నిర్లక్ష్యం చేయకూడదు



**ఆదోని రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి కూడా నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్‌ఎల్‌ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం మండలాల నుండి వచ్చిన భాదితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. కోసిగి మండలం సజ్జల గుడ్డం గ్రామానికి చెందిన హరిజన ఎల్లప్పకు సంబంధించి స.నం 28/2ఎ నందు30సెంట్ల భూమి మరియు స.నం 28/3ఎ నందు 95సెంట్ల భూమి మొత్తం 1.25ఎకరాల భూమి వారసత్వంగా సంక్రమించింది ప్రస్తుతం వేరే వారు మా భూమిని ఆక్రమణ చేశారు. కావున విచారణ చేసి న్యాయంచేయాలని అర్జీ సమర్పించారు. నందవరం మండలం చిన్న కొత్తలి గ్రామానికి చెందిన హుసేనికి సంబంధించి స.నం 181నందు బి1లో 1.75ఎకరాల భూమి ఉన్నది ఆన్‌లైన్ నందు నమోదు చేయవలసిందిగా అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి గోవిందుసింగ్, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ సత్యవతి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ సహాయకులు రామయ్య తదితరులున్నారు.

## ఉద్యమంలా జగనన్నా నువ్వే మా భవిష్యత్తు



**నందవరం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** నా ప్రయాణం సామాన్య ప్రజలతో నా యుద్ధం పెత్తందార్లతో... నాలక్ష్యం పేదరిక నిర్మూలన.. అందుకే కులం చూడకుండా.. మతం చూడకుండా. పార్టీల పట్టింపు లేకుండా అన్ని వర్గాల అర్హులైన వారికి మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఆర్థికలబ్ది చేకూర్చుతున్నాను. అయినా సరే మీ అందరికి న్యాయం చేశానని భావిస్తేనే నాకు ఓటు వేయండి అని పదే పదే విజ్ఞప్తి చేస్తున్న జగనన్నే మా భవిష్యత్తు అని రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో నినదిస్తున్నట్లు వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మిగనూరు శాసన సభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి వెల్లడించారు. మండల కేంద్రమైన నందవరం మండల వైసీపీ కన్వీనర్ గ్రామ ఉప సర్పంచ్ శివారెడ్డి గౌడ్ వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలో వారికి స్థానిక ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ రా ష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు టార్గెట్ ముఖ్యమంత్రి జగన్ ఒక్కరేనని వ్యాఖ్యానించారు. కార్యకర్తలే బలంగా, ప్రజలే బలంగా ముందుకు సాగుతున్న ఆయనను ఒంటరిగా ఎదుర్కొనే సత్తా ఏ ఒక్క పార్టీకి లేదని ఆయన తేల్చిచెప్పారు. అందుకు అన్ని పార్టీలు కలిసి గ్రూపులు కడుతు గుంపుగా గూడుపురాని చేస్తున్నాయని అరోపించారు. జగనన్న వైనాట్ 175 చెప్పినవే కాక చెప్పవని అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ధర్మకారి నాగేశ్వర్‌రావు, సర్పం చ్ తోట సావిత్రి, జడ్పీటిసి నిఖిల్ చక్రవర్తి, ఎంపిటిసి బసమ్మ, సామేలు, మా జీ జడ్పీటిసి కనకవీడు లక్ష్మీకాంతరెడ్డి, ముగతి సర్పంచ్ గొల్ల విరుపాక్షిరెడ్డి, కైరవాడి చాంద్, నందవరం వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, ఎల్లా గౌడ్, దత్తా గౌడ్, బుద్ద మల్లేష్, ఉప్పర్ రమేష్, నరేష్, గోపాల్, రామకృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు 540 విద్యార్థులు గైర్హాజరు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు గాను నాల్గవ రోజు సోమవారం జరిగిన పరీక్షకు కర్నూలు జిల్లా నుంచి మొత్తం 31,487 మంది విద్యార్థిని విద్యార్థులు ధరఖాస్తుచేసుకోగా 30,947 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. అందులో 540 మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలను పర్యవేక్షించడానికి గాను జిల్లా పరీక్ష పరిశీలకులు 6, డిఇఓ 10 కేంద్రాలను, ఫ్లయింగ్‌స్క్వాడ్ 28 పరీక్ష కేంద్రాలను తనిఖీచేశారని ఇందులో ఎటువంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని డిఇఓ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే బీసీని కలిసిన టీడీపీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్10, ప్రభాతవార్త:** పట్టణంలోని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి స్వగృహం నందు సోమవారం కొండపి టీడీపీ ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి టీడీపీ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య లు ఒంగోలు, నెల్లూరు పార్లమెంట్ల కో ఆర్డినేటర్, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఈనెల 12న భారీ వాహనాల దారి మళ్లింపు

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్10, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని అప్పలాపురం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 12వ తేది భారీ వాహనాలు అప్పలాపురం మీదుగా రాకపోకలు నిలిపివేయనున్నట్లు బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈనెల 12వ తేదిన అప్పలాపురం గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం జరగనున్న నేపథ్యంలో గ్రామంలోకి భారీ వాహనాలు, లారీలు, సిమెంట్ ట్యాంకర్లు వంటి వాహనాలు బనగానపల్లె నుండి నంద్యాలకు వెళ్లేవారు నందివర్గం-పాణ్యం మీదుగా వెళ్లాలని ఆయన సూచించారు. కావునా వాహన యజమానులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## ఘనంగా భాష్యం-02 పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**ఆదోనిటౌన్, ఏప్రిల్10, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని భాష్యం-02 బ్రాంచి వేదికపై శనివారం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాల సందడిలో భాగంగా ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించారు. కాంతారా సినిమాలోని డాన్స్ ద్వారా దైవం గురించి తెలియజేస్తూ రాఖీ సినిమాలో ఒక సన్నివేశం ద్వారా సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను కళ్లకు కట్టినట్లుగా విద్యార్థులు చూపించారు. అలాగే యోగా, కరాటె విద్యల ద్వారా మానసికోల్లాసంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. భాష్యం-02 బ్రాంచికి ముఖ్య అతిథిగా ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అలాగే కాంపిటేటివ్ పరీక్షల్లో నాసాలో గెలుపొందిన జునైదు అనే విద్యార్థికి ఎమ్మెల్యే చేతులమీదుగా బహుమతి ప్రదానం చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త వై. ప్రతాప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేడీఓ అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న నమ్మక్కాన రెట్టింపు చేస్తామని విద్యార్థులు భావితరాలకు ఉపయోగపడేలా తమ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కృషి చేస్తామన్నారు. డివిజనల్ ఇన్‌చార్జి రవివర్మ మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా పట్టుదలతో క్రమశిక్షణతో ముందుకెళ్తే విజయం మీ సొంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సదాశివ, వైస్ ప్రిన్సిపాల్ అంజి, జెడ్‌సీఓ సంగీత, హెచ్‌ఎం వాణి, ఆదోని-01 భాష్యం బ్రాంచి హెచ్‌ఎం శిరీష, పరశురామ్, తేజ, కౌసర్, వీరప్రసాద్, గ్రేస్, షేక్షావలి, వీరేష్, రాంబాబు, నిసార్‌అహ్మద్, కిరణ్, శిరీష, రాధ, హరిప్రియ, అరుణ, ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకానికి అధికారులు చర్యలు తీసుకోండి

**-ధృవ పత్రాల విషయంలో కొంత సడలింపు-ప్రభాతవార్తకు స్పందన**



**నంద్యాల విద్య, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్యపథకం కింద జిల్లాలో ఊసేలేదు అన్నవార్త సోమవారం ప్రభాతవార్తలో ప్రచురితమైంది. ఈవార్తపై స్పందించిన జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్ శ్రీశిసుసంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టరు లీలావతితో కలిసి జిల్లాలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఎంతవరకుచేశారు. అనే అంశంపై చర్చించారు. లీలావతి మాట్లాడుతూ జిల్లాలో 12 వేల మంది అనాధలుగా గుర్తించామని గుర్తించిన పిల్లలందరికి అవసరమైన దృవపత్రాలను జారీచేయాలని సంబంధిత మండల తహశీల్దార్‌లను, ఎంపిడిఓలను కోరామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సర్వే ద్వారా బాలికలను గుర్తించామని తెలిపారు. 18 సంవత్సరాల లోపుగల బాల బాలికలకు, బాలన్యాయ (రక్షణ అధరణ) చట్టం 2015 మేరకు ఈ పథకానికి అర్హులన్నారు. చదువుకునే పిల్లలకు మాత్రమే ఈ స్కీం వర్తిస్తుందని పేర్కొన్నారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు, గృహాల్లో విద్యార్థులకు ఈ స్కీం వర్తించదని తెలిపారు. జిల్లాలోని సిడిపిఓలకు, అంగన్‌వాడీ సెంటర్లలోను ఈనెల 15 లోపు అన్ని దరఖాస్తులు అందించాలని సూచించారు. ప్రతి బాలబాలికలకు తల్లిదండ్రులు మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. నెలకు రూ.4 వేలు ఇచ్చే పథకానికి అర్హతలున్నవారినే ఎంపికచేస్తామని ఆమె పేర్కొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**బండిఆత్మకూరు, ఏప్రిల్10, ప్రభాతవార్త:** మండలంలోని శింగవరంలో గ్రామంలో బండలాగుడు పోటీల్లో అకస్మికంగా మరణించిన వెంకటరమణ భౌతిక కాయాన్ని సందరి ్శంచిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఖాదర్ బాష, పెద్ద పుల్లయ్య, వార్డు మెంబరు ఆటో మా బాషలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక సర్పంచ్ భర్త రామసుబ ్బయ్య ద్వారా విషయం తెలుసుకొని వారిని పరామరి ్శంచారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు నరసింహారెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జొన్నపంట కాలిపోయింది - ఎస్పీగారు న్యాయం చేయండి

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:** ఐదు ఎకరాల కౌలుభూమి తీసుకొని మొక్క జొన్న పంట వేశాను, నా పంట ప్రక్కన జియో టవర్ ఉంది. జియో టవర్ నందు నిప్పులు రాలి జియోటవర్ కింద వున్న గడ్డి అంటుకొని పక్కనే ఉన్న జొన్న పంట సుమారు 4 ఎకరాలు కాలిపోయింది. నాకు న్యాయంచేయండి అంటూ తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన గోరుకంటి మహేంద్ర జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. జిల్లా పోలీసు కేంద్రంలో రఘువీరరెడ్డి నేతృత్వంలో పోలీస్ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 60 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. జిల్లా నలమూలల నుంచి అనేక మంది ఫిర్యాదు దారులు సమస్యలను జిల్లా ఎస్పీ ముందు ఉంచారు. బాధితులు చెప్పిన ఫిర్యాదులు విని సంబంధిత అధికారులతో స్వయంగా మాట్లాడారు. చట్టపరిధిలోఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అదేశించారు. స్పందన వచ్చిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని అదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. స్వయంగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల అస్తితగాదాలు, అత్తారింటి వేదింపులు తదితర ఫిర్యాదులు వచ్చాయి. ఉద్యోగం ఇప్పిస్తానని కరుణాకర్, రంగమ్మ, సోమశేఖర్ అను వారు రూ.15 లక్షలు డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని న్యాయం చేయాలంటు పివి ఉదయ్‌కుమార్ జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. నా కొడుకు అస్తిని తీసుకొని అన్నం పెట్టకుండా ఇంటి నుంచి గెంటివేశాడని సంజామల మండలం పేరుసోముల గ్రామానికి చెందిన ఎస్ శేఖర్‌పై ఫిర్యాదు చేశారు. జిల్లా కార్యాలయానికి ఫిర్యాదుల సమస్యలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని తెలిపారు. సబ్‌డివిజన్‌లోని అన్ని పోలీస్‌స్టేషన్లలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పందనకు వచ్చిన ఫిర్యాదుదారులక ఓంకారదేవస్థానం వారు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో దిశ డిఎస్పీ మారుతిరావు, స్పెషల్ బ్రాంచి సిఐ దస్తగిరి బాబు, దిశ ఎస్ఐ కల్పన తదిరతులు పాల్గొన్నారు.

## చెంచుల బినామీ దుఖాణాలకు దేవస్థానం నోటిసులు జారి

**శ్రీశైలంప్రాజెక్టు, ఏప్రిల్10, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలోని చెంచుల బినామి దుఖాణాలకు దేవస్థానం నోటిసులు జారిచేసింది. ఈక్రమంలోనే దేవస్థానం చెంచుల అబివృద్దిని కాంక్షిస్తూ కేటాయించిన దుఖాణాలను బినామీలకు లక్షాలాది రూపాయలకు కట్టబెట్టిన సంగతి వెలుగు చూడడంతో దేవస్థానం అదికారులు దుఖాణాల వారిగా వాస్తవాలను వెలుగు తీసి ఉన్నాతాదికారి సూచనల మేరకు అనంతరం టెండరు షరత్తు నం:18 ననుసరించి మీ యొక్క లీజును ఎందుకు రద్దు పరచకూడదో సంజాయిషీ ఇవ్వవలసిందిగా నోటిసులో పేర్కన్నాది. సంజాయిషీ సమర్పించని యెడల మీకు మంజూరుకాబడిన లీజును రద్దుపరచబడునని తెలిపారు. అదే విధంగా తిరిగి సదరు షాపును బహిరంగ వేలము ద్వారా లీజుకు ఇచ్చుటకు చర్యలు గైకొనబడునని పేర్కన్నారు. మరియు భవిష్యత్తులో దేవస్థానం నిర్వహించు టెండర్లలో పాల్గొనుటకు అనర్హులుగా పరిగణించి మిమ్ములను బ్లాక్ లిస్టులో ఉంచబడునని తెలియజేయడం జరుగు తుందని వివరించారు. కాగా చెంచులమని చెలామణి అవుతూ దేవస్థానం ఉధ్యో గాలు, మరియు దుఖాణాలు ఈ విధంగా రెండు విధాలుగా అనుభవిస్తు ఉండ డంతో మరికొందరు చెంచులు పెదవి విరుస్తున్నారు. చెంచుల్లోనే మరింత దిగు వగా జీవనం కొనసాగించే వారికి దుఖాణాలు కేటాయిస్తే జీవోనోపాది పొంద ుతామని అదికారులకు విన్నవించుకుంటునట్ల విశ్వసనీయ సమాచారం. ఈ విష యంపై దుఖాణాలను బీనామిలకు అప్పంగించిన చెంచుల్లో అంతర్మథనం మొదలైంది.

## జగనన్న మిమ్ముళ్లును ఎందుకు నమ్మాలి

**-రూ 57వేలకోట్లు విద్యత్ బారం వేసినందుకా?-బిసి**



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 10ప్రభాతవార్త :** జగనన్న మీరే మాభవిషత్తు నిన్ను నమ్మండి అంటు ప్రచారము స్టిక్కర్లు అంటిస్తున్నారు మిమ్ములను ఎందుకు నమ్మాలి ప్రజలపై రూ 57వేల కోట్లు విద్యత్ బారము మోపినందుకా అంటు బనగానపల్లె మాజీ యంయల్ బిసి జనార్దనరెడ్డి విమర్శించారు. ప్రజలపై విద్యుత్ బారము మోపిన దానినిన నిరసిస్తు తెలుగు దేశం పార్టి జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబు నాయుడు అదేశాల మేరకు కోవెలకుంట్లలో విద్యుత సౌదావద్ద పికెట్టింగు రాస్తారోకో చేపట్టారు. అనంతకు మందు స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయం వద్ద నుండి బస్టాండు రోడ్డు వైపుగా బారీ ర్యాలీగా వెళ్లుతూ విద్యుత్ సౌదాకు చేరుకున్నారు. అక్కడికి చేరుకోగనే సైకో పోయవాలి, సైకిల్ రావాలంటు కార్యకర్తలు పెద్ద ఎత్తు నినాదాలు చేశారు. అనంతరము బిసి మాట్లాడుతూ రైతుల పక్షపాతినంటు మాయ మాటలు ఎన్నో చెపా ్పవు అదికారములోకి రాగనే వాటిని గాలికి వదిలావు. పేరుకు మాత్రమే మట తప్పను మాడమ తిప్పను అనే నినాదము ఉన్న వ్యక్తులు మీరు. మేము అదికారములోక ఉన్నప్పుడు విద్యుత్ సమస్యలను పరిస్కారించాము ఇప్పటికి మూడునర్ర కాలంలో 8 సార్లు విద్యుత్ చార్జిలు పెంచారు పాదయాత్రలో కరెంటు చార్జిలు పెంచనన్నావు. 8 సార్లు పెంచి మాట తప్పావా లేదా? నీ బినామీ కంపెనీలకు అదాయం చేకూర్చుదానికి నేడు ఏకంగా రూ 57వేల కోట్లు బారము ప్రజలనెత్తిన పెట్టావు. దీనికి తోడు నాకు ఎవరు లేరు ఎవరి అండా లేదు. టివిచాన్సు ల్, పేర్లు లేవు ఉన్నదంతా మీరు అంటు కడు పేదవాడినంటు నాటకాలు అడుతున్నావు. మన దేశలో ఉన్న దనవంతులైన సియంలు ఎవరంటే ముందు వరుసల్లో మీ పేరునే తపించారు. నన్ను నమ్మండి అంటున్నావు. ఎందుకు నమ్మాలి, అసలు మీ తల్లి, చెల్లి ఉన్న ఇళ్లవద్ద ఈ స్టిక్కర్లు అంటిరాండి వారుమిమ్ములను నిమ్మతే మేము అందరము ప్రజలందరు నమ్ముతామని ఎద్దేవ వేశారు. మిమ్ములను నీకు జన్మనిచ్చిన తల్లే నమ ్మడము లేదు అలాంటి ప్రజలు ఎందుకు నమ్మాలని అరోపించారు. మీ తండ్రిని నమ్మి మీకు 151సీట్లు ఇచ్చారు. అయితే ప్రజలనమ్మకాన్ని ఒక్క చాన్సు పేరుతో వమ్ము చేశావని అరోపించారు. నిన్నటి వరకు మీరు ఏ శాసన సభ్యుడిని లెక్క చేయలేదు. అయితే శాసనమండలి ఎన్నికల పుణ్యము, అలాగే మా లోకేష్ పాదయాత్ర వస్తున్న అదార వల్లనే నేడు మీరు శాసన సభ్యులను పలుకరిస్తున్నారని అరోపించారు. కేంద్రములో ఉన్న బిజేపి మెడలు వంచుతానని గోప్పలు చెప్పావు. కాని నేడు నీ మెడలు వారి వద్ద వంచుతూ వారు చెప్పిందల్లా చేస్తున్నావని అరోపించారు. అలాగే విద్యుత్ మీటర్లు కూడా పెట్టి రైతుల నడ్డి విరచడానికి సిద్దంగా ఉన్నావని రైతులు తెలుసుకోలేక పోతున్నారుని చెప్పారు. ప్రజల నెత్తిన 6లక్షల కోట్లు బారము పెట్టావన్నారు. లక్షల కోట్లు అప్పు తెస్తున్నావు కాని ఒకటవ తేదిన ఉద్యోగుకలు జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి రాష్టాని దరిద్రంగా తయారు చేశారని అరోపించారు. అలాగే బటన్ కొక్కుతున్నారు అనొక్కువల్ల ప్రజలకు ఎంత అందుతున్నది బ్యాంకు ఎంతవరకు జమ అవుతుందిన ఏ నాడు అలోచించలేదని అరోపించారు మీ మాయామంత్రము బటన్‌లో ఏముందే తెలియదు కాని ప్రజల నడ్డి మాత్రమే విరుస్తున్నారని అరోపించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి సౌదరదిన్నె బండ్ల దస్తగిరి, పొట్టిపాడు సుబ్బారెడ్డి, పెద్దకొప్పెర్ల సర్పంచు వెంకటేశ్వరరెడ్డి బుచ్చన్న, మండల పార్టి అద్యక్షులు మద్దిలేటి, అబిరుచి మద్దిలేటి, రాజశేఖరు, కాటిరెడ్డి మల్లికార్జునరెడ్డి, లాయరు శ్రీకాంత్, గుంజలపాడు సుబ్బారెడ్డి గోవిందరెడ్డి, రాదాకృష్ణ, వుశేని, లింగాలనాయుడు, వల్లంపాడు ఉపసర్పంచు గార్లపాటి జగదీశ్వరరెడ్డి, మండల పార్టి ఉపాద్యక్షులు గడ్డంనాగార్జునరెడ్డి ఎవి సుబ్బారెడ్డి మరళీ, గుల్లదుర్తి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.